అక్కడ ఏం జరుగుతోంది!

-జిహెచ్ఎంసి బర్త్అండ్ డెత్ సర్టిఫికేట్ల వ్యవహారంపై కేంద్రం ఫోకస్
-నగరంలోని రోహింగ్యాలు..ఇతర దేశస్తులు వివరాలు సేకరణ
-శరణార్థుల బర్త్-డెత్ సర్టిఫికేట్లపై నివేదిక కోరినట్లు సమాచారం
-2021లో 20వేలకుపైగా బర్త్ సర్టిఫికేట్లు రద్దు చేసిన జిహెచ్ఎంసి
-17మంది హెల్త్ అసిస్టెంట్లు మరో ఆరుగురు వైద్యాధికారులపైనా చర్యలు

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ పరిధిలోని బర్త్, డెత్ సర్టిఫిట్ల జారీపై కేంద్ర హోంశాఖ దృష్టిసారించినట్లు తెలుస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో తిష్ట వేసిన రోహింగ్యాలకు, ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు జారీ చేస్తున్న సర్టిఫికెట్లపై నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని నికోరినట్లు తెలుస్తుంది. 2021 నుంచి ఇప్పటి వరకు జారీ చేసిన పలు బర్త్, డెత్ సర్టిఫికెట్లకు సంబంధించి అనేక ఆరోపణలు వెల్లువెత్తడంతో గత కమిషనర్ ఇలంబర్తి సర్టిఫికెట్ల జారీపై ఇంటెలిజెన్స్ వర్గాలతో దర్యాప్తు చేయించగా, కొందరు హెల్త్ అసిస్టెంట్లు లంచాలు తీసుకుని అడ్డదారిలో సర్టిఫికెట్లు జారీ చేసినట్లు గుర్తించి 17 మంది హెల్త్ అసిస్టెంట్లతో పాటు మరో ఆరుగురు వైద్యాధికారులపై జీహెచ్ఎంసీ చర్యలు కూడా తీసుకుంది. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలో బర్త్, డెత్ సర్టికెట్లు హోమ్ బర్త్ పేరిట అడ్డదారిలో జారీ అవుతున్నాయంటూ కొద్ది రోజుల క్రితం జరిగిన కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు ఆందోళన చేసిన సంగతి తెల్సిందే. ఈ క్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, నేతలు పలువురు కేంద్ర మంత్రుల ద్వారా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, కేంద్రం నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిసింది. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంటెలిజెన్స్ దర్యాప్తు చేయించగా, భారీ సంఖ్యలో ఫేక్ సర్టిఫికెట్లు జారీ చేసిన విషయం వెలుగు చూసింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు 2021లో 20వేలపై చిలుకు బర్త్ సర్టిఫికెట్లను రద్దు చేసిన ఘటనపై నివేదికలను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జీహెచ్ఎంసీని కోరినట్లు సమాచారం.

ఎందుకుంటే..

జిహెచ్ఎంసి పరిధిలో 2021లో 20వేలకుపైగా బర్త్ సర్టిఫికేట్లు రద్దు చేసిన నేపథ్యంలో ఆసర్టిఫికేట్లు పొందిన వ్యక్తులు ఎక్కడ యూస్ చేశారు..? వాటి పర్యవసనాలు ఏంటి..? ఇన్సూరెన్స్ కంపెనీలను మోసం చేశారా...? కోట్ల రూపాయల క్లెములు కొట్టేశారా...? కోర్టు కేసుల నుండి బయటపడ్డారా...? ఆస్తులు అక్రమంగా మార్చేసారా..? బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని రోహింగ్యాలు ఆధార్ కార్డులు పాస్పోర్టులు పొందారా...? దేశం విడిచి ఉగ్రవాద క్యాంపుల్లో శిక్షణ పొందుతున్నారా..? వారు మళ్లీ దేశంలోకి ప్రవేశిస్తే పరిస్థితి ఏంటి.. అన్న అంశాలపై కేంద్ర హోంశాఖ రాష్ట్ర ఇంటలిజెన్స్ బ్యూరో ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. అసలు ఆ సర్టిఫికెట్లు జారీ చేసిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సర్టిఫికెట్లను అధికారులపై వెనక్కి తీసుకున్నారా లేదా అన్న అంశాలపై విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

ఆసర్టిఫికేట్లపై యూఎన్హెచ్సీఆర్ ఉండాలి..

ఇతర దేశాల నుంచి నగరానికి వచ్చిన వారికి అవసరమైతే బర్త్, డెత్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటే యూఎన్ హెచ్ సీఆర్ అని రాసి ఉండేలా సర్టిఫికెట్లు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీకి సిఫార్సులు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే యునైటెడ్ నేషన్స్ హై కమీషన్ ఫర్ రెఫ్యూజీస్(యూఎన్ హెచ్ సీఆర్) అనే పదాన్ని కోడ్ చేస్తూ సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉండగా, 2021లో జీహెచ్ఎంసీ అధికారులు ఈ పదాన్ని కోడ్ చేయకుండా జారీ చేసిన బర్త్, డెత్ సర్టిఫికెట్లలో చాలా వరకు దుర్వినియోగమైనట్లు ఆరోపణలున్నాయి. శరణార్థులను మన దేశంతో పాటు వివిధ దేశాల్లో తరలించేందుకు ఐక్యరాజ్య సమితి ఓఎన్జీఓను కూడా నియమించినట్లు సమాచారం. కానీ జీహెచ్ఎంసీ బర్త్, డెత్ సర్టిఫికెట్లలో యూఎన్హెచ్సీఆర్ అనే పదం లేకుండానే జారీ చేస్తూ, ఇలా జారీ చేసిన సర్టిఫికెట్ల వివరాల్ని ప్రత్యేకంగా ఓరిజిస్టార్ లో నమోదు చేస్తున్నట్లు తెలిసింది. ఈ వివరాలతోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదికలను పంపేందుకు సిద్ధమైనట్లు సమాచారం. కేవలం రిజిస్టార్లో యూఎన్ హెచ్ సీఆర్ అని రాసిన బర్త్ సర్టిఫికెట్లను ఇప్పటి వరకు పాతబస్తీలోని బార్కాస్ తో పాటు పాతబస్తీలోని జీహెచ్ఎంసీ సరిహద్దు ప్రాంతంలో నివసించేవారికి జారీ చేయగా, చాంద్రాయణగుట్ట సమీపంలోని బండ్లగూడ ప్రాంతంలో కూడా ఈ రకమైన బర్త్ సర్టిఫికెట్లను జారీ చేసినట్లు తెలుస్తుంది.

హైదరాబాద్ వార్త

అంగన్వాడీల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

-మెనుప్రకారం వారంలో రెండురోజులు ఎగ్ బిర్యానీ పెట్టాలి
-కలెక్టర్ హరిచందన దాసరి
-ఎంజినగర్ అంగన్వాడీ కేంద్రం, స్కూల్, బస్తీదవాఖానాల్లో ఆకస్మిక తనిఖీ

గులాబీపూలు ఇచ్చి కలెక్టర్కు స్వాగతం పలుకుతున్న అంగన్వాడీ చిన్నారులు

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న ఎగ్ బిర్యానీ చాలా బాగుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. బుధవారం ఎంజి నగర్ లోని మురాద్ నగర్, చాచా నెహ్రూ నగర్ లోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంధుల హాస్టల్, బస్తి దవఖానాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలోభాగంగా అందిస్తున్న ఎగ్ బిర్యానీ పరిశీలించి రుచి చూసి బాగుందన్నారు. మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు అందించాలన్నారు. అంగన్వాడి పాఠశాల లోని పిల్లలు కలెక్టర్ కు స్వాగత పూర్వకంగా గులాబీ పువ్వు ఇవ్వగా చిరునవ్వుతో స్వీకరించారు. ఎలా చదువుతున్నారు, ఉపాధ్యాయులు బాగా బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఆటవస్తులతో ఎక్కువ సమయం నడిపేలా చూడాలని టీచర్లను సూచించారు. అలాగే కేంద్రంలో ఉన్న స్టోర్ను పరిశీలించి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోకి మార్చాలని సిడిపిఓను ఆదేశించారు. కేంద్రంలో పరిశుభ్రంగా ఉంచాలని అలాగే త్రాగునీరు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చినబాలింతలు గర్భిణులకు అందుతున్న ఆహార పదార్థాలు సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం మురాద్ నగర్, చాచా నెహ్రూ నగర్ పాఠశాలలు సందర్శించి పాఠశాలలోని వాష్ బేసిన్, టాయిలెట్స్ లను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే పాఠశాల కమిటీలో చర్చించి పరిష్కారం చేసుకోవాలన్నారు. తదుపరి వయవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల హాస్టల్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న అంధులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అంధులకు మెరుగైన సేవలు అందించాలని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఎప్పటికప్పుడుఅంధులకు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని సూచించారు. ఈ కేంద్రంలో ఎక్కువగా ఇంటర్, డిగ్రీ, పీజీ పిల్లలు ఉండడంతో కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధం చేయాలని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. బస్తీ దవఖానను సందర్శించి బస్తీ వాసులకు అందిస్తున్న వైద్య సేవల గురించి, ఓపి వివరాలను మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. దవఖానలోని స్టోర్ రూమ్ పరిశీలించి మందుల కొరత లేకుండా చూడాలని వైద్యాధికారిని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, సిడిపిఓ రేణుక, వార్డెన్ చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సాజిద్, డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్ రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ప్రాణాలతో చెలగాటం..

-తాగి పోలీసులకు పట్టుబడ్డ స్కూల్బస్ డ్రైవర్లు

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: లక్షలు పోసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తే.. వారి భద్రతను యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయి. అసలు డ్రైవర్ ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడనే విషయాన్ని సైతం గమనించలేకపోతున్నారు. తప్పతాగి వస్తున్నా గుర్తించలేకపోతున్నారు. దీంతో తాము నడిపేది స్కూల్ బస్సు కావడంతో తమను పోలీసులు ఆపరని, తనిఖీ చేయరని ఇలా తప్పతాగి వస్తున్నారు. ఈమేరకు బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు స్కూల్ బస్సులపై స్పెషల్డ్రైవ్ నిర్వహించగా పలువురు స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడ్డారు. యూసఫ్ గూడ బస్తీలో ట్రాఫిక్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో క్వీన్స్, ప్రిజం స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో డ్రైవర్కు 156 రీడింగ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో బస్సును స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు.. అమీర్ పేట్ లోనూ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.. శ్రీ చైతన్య స్కూల్ బస్సు డ్రైవర్ కేశవరెడ్డికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా.. 202మోతాదు వచ్చిందని పోలీసుల వెల్లడించారు. దీంతో ఆ స్కూల్ బస్సును సీజ్ చేశారు. అయితే ఈవ్యవహారంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అసలే సిటీలో వాహనాల రద్దీ రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఇంత మోతాదులో తాగి నడిపి ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహించాలి? ఇప్పటికైనా పాఠశాల నిర్వాహకులు కళ్లు తెరుచుకుని ఫీజుల వసూళ్లు, అడ్మిషన్లపై దృష్టి పెట్టడం కాకుండా.. తమను నమ్మి స్కూల్లో చదువుతున్న చిన్నారుల భద్రతపై దృష్టి పెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

నెక్నాంపూర్లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

- రోడ్డు వేయించే అధికారులతో గొడవ పడడం నేరమని హెచ్చరిక

నెక్నాంపూర్లో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృశ్యం

నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్లో బుధవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ పర్యటించారు. ఇటీవల హైటెన్షన్ వైర్ల కింద రోడ్డు వేసేందుకు వచ్చిన ఏఈ,డీఈలతో స్థానికులు గొడవ పడి పనులు అడ్డుకున్నారు. ఈ విషయంపై వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాథ్రెడ్డి హైడ్రా కమీషనర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన కమీషనర్ బుధవారం నెక్నాంపూర్కు వచ్చి రోడ్డు వేస్తున్న స్థలంను పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో, హైటెన్షన్ వైర్ల కింద రోడ్డు వేయడంను ఎందుకు అడ్డుకుంటున్నారని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రశ్నించారు. ఏఈ,డీఈ,టిపిఓలు దగ్గరుండి ఈ రోడ్డును పూర్తి చేయించాలని రంగనాథ్ ఆదేశించారు. నాలాలు, వరద కాలువలు, చెరువులు, కుంటల పరిరక్షణకు హైడ్రా అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఏ ప్రాంతంలో అయినా కబ్జాలు చేస్తుంటే వెంటనే స్థానికులు హైడ్రాను సంప్రదించాలని, వీలైనంత త్వరగా చెరువులు, కుంటలను కబ్జా చెర నుంచి విడిపిస్తామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్ మనుచౌదరి

భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

దుండిగల్, జూన్ 18 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక సంఘం భౌరంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కలెక్టర్ మనుచౌదరి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈమేరకు కలెక్టర్ మాట్లాడుతూ పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగేలా విద్యాభోదన చేస్తూ వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు సమపాలన పాటించాలని, నిబందనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట తహాసీల్దార్ సయ్యద్ మతీన్, ఆర్ఐ రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదాం: చాడ వెంకట్ రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్ రెడ్డి

హయత్ నగర్, జూన్ 18 ప్రభాతవార్త: మతోన్మాదానికి, మతోన్మాద దాడులకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడవెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. తట్టిఅన్నారం లోని శారోన్ జాన్స్ ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి నాలుగవ మహాసభకు ఆయన హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల, మతాల పేర్లతో సామాన్యులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. గుజరాత్ లో నేర చరిత్ర కలిగిన మోడీ, అమిత్ షా లు దేశంలో అదే తరహా పాలనని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలకి సీపీఐ తల్లి పార్టీ అని, పీపుల్స్ వార్ వ్యవస్థాపకులు కొండపల్లి సీతారామయ్య కూడా సీపీఐ నాయకులే అని తెలిపారు. దేశపౌరులని రక్షించాల్సిన ఆర్మీ మావోయిస్టులను, అమాయక ఆదివాసీలను హత్యలు చేస్తూ ఎన్కౌంటర్లని అని కట్టు కథలు అల్లుతున్నారని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ దాడిని వెంటనే నిలిపివేసి ఆదివాసీ ప్రాంతాల్లో మొహరించిన సైన్యాన్ని వెనక్కి రప్పించి, మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, నాయకులు అజ్మీరా హరిసింగ్ నాయక్, పబ్బతి లక్ష్మణ్, కేతరాజు నర్సింహ, నవనీత, అరుణ, వేణు ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్తః

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

రక్షణ శాఖ, కంటోన్మెంట్ బోర్డు స్థలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఇంజనీర్ సిహెచ్ ఉమా శంకర్ హెచ్చరించారు. బోర్డు సీఈవో మధుకర్ నాయక్ ఆదేశాల మేరకు బుధవారం 8వ వార్డు లోని డౌట్టన్ సదర్ బజార్లో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించుకొని స్క్రాప్ దుకాణాన్ని కొనసాగిస్తున్నాడు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డుసీ ల్యాండ్ను ఆక్రమించుకొని రైలింగ్ ఏర్పాటు చేశాడు. విషయం తెలుసుకున్న బోర్డు ఇంజనీర్లు బుధవారం అక్రమంగా వెలిసిన నిర్మాణాలను జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు దినేష్ కృష్ణ కాంత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ అమిత్, దఫేదార్ రాజేష్లు పాల్గొన్నారు.

20నుంచి 22వరకు యుపిఎస్సీ పరీక్షలు

-జిల్లాలో 5కేంద్రాలు..1134 మంది అభ్యర్థులు
-డిఆర్వో వెంకటాచారి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్వో వెంకటాచారి, యుపిఎస్సీ పరిశీలకులు టివి వంశీధర్ తదితరులు

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: యూనియన్ పబ్లిక్ సర్వీస్ మూడు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఓ ఈ వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ "ఇండియన్ ఎకనామిక్స్ సర్వీస్ ఎగ్జామినేషన్,ఇండియన్ స్టాటిస్టికల్ ఎగ్జామినేషన్, "కంబైన్డ్ జియోసైంటిస్ట్ (మెయిన్) ఎగ్జామినేషన్లు జూన్ 20,21, 22 తేదీలలో జరగనున్న నేపథ్యంలో నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మూడు పరీక్షల నిర్వహణకు కేటాయించిన 5 కేంద్రాలలో మొత్తం 1134 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. 21న జరిగే ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ పరీక్ష మినహా, అన్ని పరీక్షలు డిస్క్రిప్టివ్(క్వశ్చన్ కం ఆన్సర్ బుక్ లెట్)గా ఉంటాయి, ఇది ఓఎంఆర్ ఆధారిత పరీక్ష, టిపీ వంశీధర్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడానికి రాష్ట్ర పరిశీలకుడిగా నియమించబడ్డారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద క్లాక్రూమ్ ఏర్పాటు ఉండదని అలాగే అభ్యర్థులు తమ సొంత వస్తువులకు వేరే చోట పెట్టుకోవాలని ఎవరి వస్తువులకు వారే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈఅడ్మిట్ కార్డు, గుర్తింపు రుజువు, ఫొటోగ్రాఫ్ కాపీలు, పెన్, పెన్సిల్ మరియు వాటర్ బాటిల్ మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉందని ఆయన తెలియజేశారు. మొబైల్స్ లేదా ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద అభ్యర్థులను తనిఖీ చేయడానికి సిబ్బందిని ఉంచాలని, తనిఖీ లో మెటల్ డిటెక్టర్లను ఉపయోగించాలని పోలీసు శాఖను సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ప్రశ్నాపత్రాల తరలింపులో అలాగే విద్యార్థుల రాకపోకలకు ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని అన్నారు." సమావేశంలో అదనపు డిప్యూటీ కమిషనర్ ఎన్. భాస్కర్, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రాములు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాటిగడ్డలో పోలీసుల కార్డన్ సెర్చ్..

-సరైన ధృవ పత్రాలు లేని 70వాహనాలు స్వాధీనం
-ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 4లక్షల విలువైన విదేశీ సిగరెట్లు స్వాధీనం
-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
-ఉత్తర మండలం డిసిపి సాధన రష్మీ పెరుమాళ్

పాటిగడ్డలో తనిఖీలు నిర్వహిస్తున్న ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్.

బేగంపేట జూన్ 18,ప్రభాతవార్త బేగంపేట పరిధిలోని అత్యంత అధికంగా పేదలు నివసించే బస్తీ పాటిగడ్డ. గతంలో ఇక్కడ సెక్రటేరియట్ లో విధులు నిర్వర్తించే వారికోసం నివాసాలను నిర్మించారు. అయితే అవి ప్రస్తుతం శిధిల దశకు చేరాయి. ఉద్యోగులు కూడా ఎక్కువ మంది ఇక్కడ ఉండటం లేదు. పాడు బడిన నివాసాలే గంజాయి బ్యాచ్లు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారాయి. ఈ విషయంపై స్థానికులు పలు మార్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు మంగళవారం రాత్రి సమయంలో పాటిగడ్డలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉత్తర మండలం డీసీపీ రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 200మంది పోలీసులతో పాటిగడ్డలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాటిగడ్డ, ఎన్బిటినగర్ ప్రాంతాల్లోని 500ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెల్సుకున్నారు. అనుమానితులను ప్రశ్నించడంతో పాటు వారి గుర్తింపు పత్రాలను తనిఖీ చేసారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితులైన 11మందితో పోలీసులు ఆరా తీసారు. ప్రస్తుతం వారి కదలికలను గురించి అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా సరియైన ధృవ పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 70 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక ఇంట్లో మక్బూల్ అనే వ్యక్తి నిల్వ ఉంచిన రూ 4 లక్షల విలువైన విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల కోసం వినియోగించే రోలింగ్ పేపర్లను కూడా అతని వద్ద గుర్తించారు. అవి ఎక్కడి నుంచి తీసుకు వచ్చాడు తెల్సుకునేందుకు మక్బూల్ పై కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం పోలీస స్టేషన్ కు తరలించారు. ఈ దాడులలో అదనపు డీసీపీ అశోక్, ఏసీపీలు గోపాల కృష్ణమూర్తి, సైదయ్య, బేగంపేట ఇన్స్పెక్టర్ బి. ప్రసాదరావు, ఎస్సైలు శ్రీధర్, జయచందర్, వరలక్ష్మి, అన్ని పోలీసు స్టేషన్లకు చెందిన పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. గొడవలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం డయల్ 100కి కాల్ చేయాలని ఆమె తెలియజేసారు.

లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం

వరదముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

హైదరాబాద్, జూన్ 18,ప్రభాతవార్త: లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు లేకుండా తక్షణ తాత్కాలిక చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చార్మినార్ జోన్ సంతోష్ నగర్ సర్కిల్ లో ముంపు ప్రాంతాలను బుధవారం యాకుత్పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల్లో వరద నీటిని పంపింగ్ చేసి లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని మెయింటెనెన్స్ సిఈ ని ఆదేశించారు. వరద నీటి ప్రవాహాన్ని నియంత్రించడానికి శాశ్వత చర్యల కోసం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ వెంకన్న, జోనల్ ఎస్. ఈ మహేశ్వర్ రెడ్డి, డిసి మంగతాయారు, సిఈ సహదేవ్ రత్నాకర్, ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస్, కార్పొరేటర్ వాసిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతత, ఆరోగ్యాన్ని పెంచేందుకు యోగా దోహదం : మాధవరం కాంతారావు

కెపిహెచ్బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో యాంత్రికమైన జీవనశైలితో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారనీ మానసిక ప్రశాంతత, శారీరక పటుత్వం పెంచేందుకు యోగా దోహదపడుతుందని కూకట్పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు పేర్కొన్నారు. 2025లో అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ఉంటుందని యోగా ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిందనీ భారత ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం జూన్ 21, ఉదయం 6 గంటలకు, కూకట్పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే అంతర్జాతీయ యోగా వేడుకలకు ఆరోగ్యాభిలాషులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.

ఆర్‌టిసి బసిల మహాసభను విజయవంతం చేయాలి

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్తః

ఈ నెల 24వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుపతల పెట్టిన ఆర్‌టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ మహాసభ పోస్టర్‌ను హైదరాబాద్ జోన్ గౌరవ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. బుధవారం జూబ్లీబస్ స్టేషన్ వద్ద జరిగిన ఆర్‌టీసీ ఉద్యోగుల సమావేశంలో ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లందరు ఐక్యంగా సంఘటితం అయినప్పుడే హక్కులను సాధించికోవడం సులభ తరం అవుతుందని, కాబట్టి ఈ నెల 24న జరుపతలపెట్టిన మహాసభ కు తోటి ఉద్యోగులను తరలించడంలో నాయకులు ముందుండి బాధ్యత వహించే నప్పుడే సభ విజవంతం అవుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, ఆర్‌టీసీ ఎండీ కూడా హాజరు కానున్నారని, కాబట్టి ఆర్‌టీసీలో బీసీల సత్తా ఏమిటో నిరూపించుకునే సమయం ఆసన్నమైందని పవన్ కుమార్ తెలిపారు. నగరంలోని 24బస్ డిపోలతో పాటు మిగతా రిజియన్ ల నుంచి కూడా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలిని పవన్ కుమార్ గౌడ్ కోరారు. సమావేశానికి సంఘం ప్రధాన కార్యదర్శి నిరంజన్ అధ్యక్షత వహించగా తిరుపతయ్య, వెంకటేష్, మాధర్, కృష్ణ, రేణుక, సృజన, మంగమ్మలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్

కలెక్టర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్తః

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మారేడుపల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికంగా నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ప్లాట్లను కేటాయించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరైన జైపాల్‌రెడ్డి

నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త : ఫోన్ ట్యాపింగ్ కేసులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి బుధవారం అర గంట పాటు విచారణకు హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డితో రోజూ టచ్‌లో ఉంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారు. అప్పట్లో రేవంత్‌రెడ్డితో పాటు జైపాల్‌రెడ్డి సైతం జైలుకు వెళ్లారు. దీంతో జైపాల్‌రెడ్డి, ఆయన డ్రైవర్ ఇద్దరి ఫోన్లను గత సర్కారు ట్యాప్ చేయించింది. దీన్ని పసిగట్టిన జైపాల్‌రెడ్డి అప్పట్లోనే తన ఫోన్ ట్యాప్ అవుతుందని ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సిట్ అధికారులు జెట్ స్పీడ్‌తో జరుపుతున్నారు. ఎవరెవరు తమ ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని ఫిర్యాదు చేశారో వారందరిని పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నన్ను సిట్ అధికారులు పిలిచి అరగంట పాటు విచారించారని, వారు అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానాలు చెప్పానని ముంగి జైపాల్‌రెడ్డి వివరించారు.

ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు

నార్సింగి మున్సిపల్ కార్యాలయం ముందు మహిళా ఉద్యోగులు, సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త : వంద రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నార్సింగి మున్సిపల్ భవనం ముందు మహిళా ఉద్యోగులు, సిబ్బందికి "ముగ్గుల పోటీలు" నిర్వహించారు. కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిపిఓ మణిహారిక ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సెప్టెంబర్ 10.వ,తేదీన సత్కారం, జ్ఞాపికలు అందజేస్తారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. స్వరూప, కవిత, జోత్స్న, సుశ్మ, శిరీష, అనూష, రాణి, రాజశ్రీ, మీనాక్షమ్మ, రమాదేవి, జ్యోతి, మంజూల తదితరులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేదం, పర్యావరణ పరిరక్షణ, తడి,పొడి చెత్త వేరు చేయడంపై విద్యార్థులకు వ్యాసరచన, పేయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సైతం 100.రోజుల ప్రణాలిక ముగింపు రోజు సర్టిఫికెట్లు అందజేసి, అభినందించనున్నట్లు టిపిఓ మణిహారిక వివరించారు.

గుల్‌మోహర్‌పార్క్‌లో పతంజలి ఉచిత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యోగాడే వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న భేరి రామచందర్‌యాదవ్,యోగా శిక్షకులు

రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలి

-పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

కెపిహెచ్బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, డీసీ గంగాధర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి 100ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, ప్రణాళికను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలుతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానార్ గణపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు గోవర్ధన్ రాజీవ్, శ్రావణి, నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవి కుమార్, గురువా రెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు జనప్రియ, దయ నంద్, లైన్స్ మధుకర్, కరణ్ కుమార్, స్ట్రీట్ లైట్స్ స్వప్న శ్రీనివాస్, నాయక్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అరికెపూడి గాంధీ

ప్రణాళిక బద్ధంగా బండ్లగూడను అభివృద్ధి చేస్తున్నా : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌ను ప్రణాలికబద్దంగా అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 12,17,18,19,20. 22.డివిజన్ల పరిధుల్లో రూ.7.కోట్ల 44.లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు పనులకు కమీషనర్ శరత్ చంద్ర, మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున నిదులు వెచ్చిస్తున్నామన్నారు. గతంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండేదని, దీంతో వర్షాకాలం వస్తే ఎక్కడికక్కడా మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లేవని, వేసవిలో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ప్రణాలిక బద్దంగా పని చేస్తూ, భూగర్భ డ్రైనేజి వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించామని, మంచినీటి సమస్య రాకుండా జల మండలి ఉన్నతాధికారులతో మాట్లాడి నీటి క్వాంటిటీని పెంచుకోవడం జరిగిందన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్డు పనులకు పెద్దపీఠ వేస్తున్నామన్నారు. అధికారులు చక్కగా పని చేస్తున్నారని, వారికి నాయకులు, ప్రజలు సహకరించి అభివృద్ధిని మరింత వేగంగా చేయించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయం చేద్దామని, ఇప్పుడు కుల, మత,పార్టీలకు అతీతంగా అభివృద్ధిని చేసుకుందామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీలత సురేష్‌గౌడ్, నాయకులు ఆంజనేయులు, పాపయ్యయాదవ్, గోపాల్, నవీన్, శ్రీనివాస్, రాంప్రసాద్, నరేష్, సుమన్‌గౌడ్, హరీష్‌గౌడ్, విష్ణు పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పోరేషన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు.

కెపిహెచ్‌బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు చేయాలని బండి రమేష్ వినతి

కెపిహెచ్బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త

నియోజకవర్గ సమస్యల పరిష్కార కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్‌ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని బండి రమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దాదాపు 630 అల్పాదాయా వర్గాల గృహాలతోపాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయన్నారు. అలాగే జేవన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చిడ్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి బండి రమేష్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చినట్లు బండి రమేష్ పేర్కొన్నారు.

మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బండి రమేష్

కమిషనర్ వెంకట్రావు పదవీ కాలాన్ని పొడిగించాలని అర్చక జెఎసి విజ్ఞప్తి

గన్‌ఫౌండ్రి,జూన్ 18ప్రభాతవార్త: అతి స్వల్ప కాలంలో పెండింగ్‌లో ఉన్న అనేక ఫైళ్లను పరిష్కరించడం,జిల్లా వారిగా అర్చక వెల్ఫేర్ బోర్డు పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంతోపాటు పెండింగ్‌లోఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కమీషనర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఈమేరకు దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.వెంకట్రావును అర్చక ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు.జెఏసి చైర్మన్ గంగుఉపేంద్రశర్మ,కన్వీనర్ పరాశరం రవీంద్రచార్యులు,కాందూరి కృష్ణమాచార్యులు, కార్యనిర్వాహక అధ్యక్షులు అగ్నిహోత్ర చంద్రశేఖర్,ఇతర జెఏసి నాయకులు,అర్చకులు,ఉద్యోగులు కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషనర్ ఎస్.వెంకట్రావు పదవి విరమణ ఆగస్టు 2025న పదవి విరమణ చేయనున్నట్లు తెలిపారు.అందుకు కమీషనర్ వెంకట్రావు పదవి కాలం పొడగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పదవి కాలని మరో రెండు సంవత్సరాల పాటు పొడిగించాలన్నారు.సమర్దులైన అధికారిని కొనసాగిస్తే దేవాదాయశాఖ తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అంతేకాకుండా కాందూరి కృష్ణమాచార్యులు స్వయంగా చిత్రకటించిన కమీషనర్ చిత్రపటాన్ని అందచేశారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అర్చక వెల్ఫేర్ బోర్డు లబ్దిదారులకు త్వరలో పరిష్కరించేందుకుగాను మంత్రి కొండా సురేఖ,ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.వెంకట్రావును సన్మానించిన అర్చకులు

పెన్షనర్లకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

-ప్రధానికి లక్షలాది సంతకాలతో వినతిపత్రాలను పంపుతాం

-తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ సర్వసభ్య సమావేశం నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్మన్ కె.లక్ష్మయ్యకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్

హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్మన్ కె.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావవేశంలో పెన్షనర్లు ఎదుర్కొటున్న సమస్యలతో పాటు ఇతర అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 23న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లక్షలాది పెన్షనర్ల సంతకాలతో వినతిపత్రాలను పంపే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ తులసీ సత్యనారాయణ, తెలంగాణ విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పెన్షనర్లకు సంబంధించి వినతి పత్రాన్ని సమర్పించారు

ఎమ్మెల్యే గోపీనాథ్ సేవలు మరువలేనివి

-నివాళులర్పించిన పలువురు నేతలు

దివంగత నేత మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పలువురు నేతలు

శేరిలింగంపల్లి, జూన్18 ప్రభాతవార్త

జూబ్లిహిల్స్ శాసనసభ్యులు,దివంగత నేత మాగంటి గోపీనాథ్ సేవలు మరువలేనివని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. స్వర్గీయ గోపీనాథ్ దశదినకర్మ కార్యక్రమాన్ని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు,ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్‌కుమార్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దివంగత మాగంటి గోపీనాథ్ అకాల మరణం అత్యంత బాధాకరమని, అనారోగ్యంతో ఆయన మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. మాగంటి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృధుస్వభావి, సౌమ్యుడు, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన వారి జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి జూబ్లిహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ఎనలేని కృషిచేశారని గుర్తుచేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు నాయకకులు తమ ప్రగాఢ సానుభూతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, పాతూరి వెంకట్రావు,సాంబశివరావు, విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

మూసీ బఫర్‌జోన్‌లో దర్జాగా షెడ్ నిర్మాణం

-మూసి ప్రక్షాళనపై సర్కారు సీరియస్

-ప్రభుత్వ లక్ష్యానికి గండి

-అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి

అత్తాపూర్ జూన్ 18, ప్రభాతవార్త : మూసీ నదిని ప్రక్షాళన చేసి సుందరంగా మార్చాలన్నది ప్రభుత్వ ఆశయం. ఇందుకోసం కాంగ్రెస్ సర్కారు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారు. మూసి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్లు నిర్మిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మూసి బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్నా అడిగే నాథుడే లేకుండా పోయారని ఈ సందర్భంగా స్థానికులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్లో మూసినది ప్రవహిస్తుంది. అయితే, కొందరు అక్రమార్కులు ఇరిగేషన్ శాఖ నిబంధనలపై నీల్లు చల్లుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మూసినదికి ఆనుకొని కొద్ది దూరంలోనే రూల్స్ కు వ్యతిరేకంగా భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం చేపట్టారు. పనులు ప్రారంభించి సుమారు నెలరోజులు అవుతుందని, స్థానికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షెడ్డు నిర్మాణ పనులు కూడా పూర్తి కావస్తున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మూసి నది పరిసరాల్లో షెడ్డు నిర్మిస్తున్న దృశ్యం

చర్యలు తీసుకుంటాం

-శ్రీధర్ టౌన్ ప్లానింగ్ ఏసీపి రాజేంద్రనగర్

మూసీ నది తీరంలో చేపట్టిన షెడ్డు నిర్మాణం విషయం నా దృష్టికి రాలేదు. దానికి ఎలాంటి అనుమతులు లేవు. ఈ విషయంలో వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. అందరూ నిబంధనలను అనుసరించాలని ఎసిపి శ్రీధర్ సూచించారు.

ఆటోల పర్మిట్లను అడ్డుకుంటే ఫైనాన్సియర్ల తాటతీస్తాం

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఉచిత ఆటో పర్మిట్లను ప్రైవేటు ఆటో ఫైనాన్సియర్లు అడ్డుకుంటే తాటతీస్తామని తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ సంఘాల జెఎసి హెచ్చరించింది. వడ్డీ రాబందువుల్లైన ఆటో ఫైనాన్సియర్లు తమ అక్రమ వ్యాపారంతో ఆటో డ్రైవర్లను నిలువు దోపిడి చేసేందుకే పర్మిట్లను అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని జెఎసి నాయకులు ఆరోపించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం, నాయకులు వి.మారయ్య, అజయ్‌బాబు తదితరులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఫైనాన్సియర్ల అరాచకాలు కొనసాగిస్తూనే ఉన్నారని, కాలం చెల్లిన ఆటోలను తుక్కుగా మార్చి ఆ పర్మిట్లపై కొత్త ఆటోలను కోనుగోలు చేస్తూ ఆర్‌బిఐ నిబంధనలను ఉల్లంఘిస్తూ కోట్ల మేరకు అక్రమంగా వ్యాపారం చేస్తున్నారని చెప్పారు. వేల ఆటోల పర్మిట్లు ఫైనాన్సియర్ల వద్ద ఉన్నాయని, ఫైనాన్స్ సంస్థల నుంచి అప్పులు తీసుకుని ఆటోలను కొనుగోలు చేసిన డ్రైవర్లు కిస్తులు చెల్లించలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగాన్ని రూపుమాపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఉచిత ఆటో పర్మిట్లను జారీ చేయన్తుందని, దీంతో తమ అక్రమ వ్యాపారం జరగదని భావించిన ఆటో ఫైనాన్సియర్లు జీవొను అడ్డుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ప్రయత్నాలను ఆపకుంటే వారి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న బి.వెంకటేశం

కోడెల సంరక్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందించాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:

వేములవాడ రాజరాజేశ్వర దేవాలయంలో కోడెల సంరక్షణకై శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడెల రాజన్న స్వామికి కోడె మొక్కు చెల్లిస్తే కోర్కెలు తీరుతాయని భక్తులు నమ్ముతూ ఉంటారని గుర్తు చేశారు. ఈ కోడెలతో కోట్లాది రూపాయల ఆదాయం ఆలయానికి వస్తున్నప్పటికీ కోడెల సంరక్షణ విషయంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం విచారకరమని అన్నారు. వారం రోజుల వ్యవధిలో దాదాపు పదిహేనుకుపైగా కోడెలు మృత్యువాత పడినా, ఆలయ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా పూడ్చి పెట్టటం జరుగుతోందని ఆరోపించారు. దేవాదాయ శాఖా మంత్రి కానీ, ముఖ్యమంత్రి కానీ దీనిపై స్పందించక పోవటం దారుణమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి కోసం మాజీ సర్పంచులు చేసిన బిల్లుల బకాయిలు అధికారంలోకి రాగానే చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఆదుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. తక్షణమే సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, బిల్లులు చెల్లించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్

భోజగుట్ట వాసులకు అండగా ఉంటా : ఫిరోజ్ ఖాన్

బొజగుట్ట సమస్యను ఫిరోజ్ ఖాన్ కు వివరిస్తున్న నాగారం వేణు గౌడ్

మెహదీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త : భోజగుంట వాసులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆసిఫ్ నగర్ మండల రెవెన్యూ అధికారులు గట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఇండ్లను కూల్చి వేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణు గౌడ్ ఆధ్వర్యంలో ఫిరోజ్ ఖాన్ ను కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. దీంతో స్పందించిన ఫిరోజ్ ఖాన్ వెనువెంటనే హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన ను కలిసి బొజగుట్టలో జరుగుతున్న కుల్చివేతల ను నిలిపివేయాలని కోరారు. దీంతో కలెక్టర్ హరి చందన కూల్చివేతల ను ఆపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో భోజ గుట్టలో కూల్చివేతలు ఆగిపోయాయని తెలిపారు.

కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య చైర్మన్‌గా అశ్విని కుమార్

కోవం నూతన కార్యవర్గం.

మెహదీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త: మెహిదీపట్నం కాలనీల సంక్షేమ సంఘాల నూతన చైర్మన్ గా పి.అశ్విని కుమార్ ఎన్నికైనారు. బుధవారం గుడిమల్కాపూర్ లో జరిగిన నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన 45 కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా జీ.వి సుబ్బారావు, అధ్యక్షునిగా ఆర్.అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.అప్పారావు, కార్యదర్శులుగా లింగాల సుధాకర్, మల్లికార్జున్ అడికి, ఎస్.కృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా బి.జానకిరామ్, సభ్యులుగా మీర్జా, కరీం బేగ్, విజయ్ ఆనంద్, టి ఎస్ ఆనంద్ రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పి.అశ్విని కుమార్ మాట్లాడుతూ...కాలనీల అభివృద్ధి, సమస్యల పరిష్కారమదేయంగా కోవం కార్యవర్గ సభ్యులు పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

బోనాలు నిధులకు ఆలయాల నిర్వాహకులు దరఖాస్తు చేసుకోండి : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూన్ 18 ప్రభాతవార్తః

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాలు నిధుల మంజూరుకు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ సూచిస్తున్నారు. ప్రతీ ఏటా బోనాలు సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి దేవాలయాలకు అలంకరణ, ఇతరత్రా అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసే సంప్రదాయాన్ని పాటిస్తోంది. గత సంవత్సరం నిధులు పొందిన ఆలయాల నిర్వాహకుల దరఖాస్తులను మాత్రమే స్వీకరించనున్నారు. తమ ఆలయం లెటర్ హెడ్ తో పాటు ఆలయం ఫోటో, ప్రెసిడెంట్/సెక్రటరీ ఆధార్ కార్డు జెరాక్స్, ఆలయం బ్యాంక్ అక్కౌంట్ వివరాలు, నిధుల వినియోగం వివరాలతో యుటిలైజేషన్ సర్టిఫికేట్, రెండు రెవిన్యూ స్టాంప్స్ అందచేయాలని సూచించారు. గత సంవత్సరం పొందిన చెక్కు జెరాక్స్ కాపీని కూడా జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న 3వ వార్డు ప్రజలు

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డులోని పలు ప్రాంతాల్లో మంచినీరు,డ్రైనేజీ, రోడ్లు, అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ 3వ వార్డు ప్రజలు బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు ఆయన స్పందిస్తూ తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే పరిష్కరిస్తామన్నారు.

21న యోగా డేను విజయవంతం చేయాలి : కొంతం దీపిక

మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కులో యోగా చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: ఈ నెల 21న అంతర్జాతీయ యోగా డేను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బుధవారం మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కులో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. యోగాతో ఆరోగ్య పరిరక్షణ, ఫిట్నెస్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు జీతూగుప్త, ప్రశాంత్, ,నాయకులు గణేష్,రాహుల్, చిన్న వీరయ్య, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి.కె.నర్సింగ్‌రావ్ తదితరులు

సమస్యలు పరిష్కారమే ధ్యేయం: కార్పొరేటర్

కాలనీ వాసులుతో కార్పొరేటర్

అల్వాల్, జూన్ 18 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం జరుగుతుందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రిట్రీట్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించారు. డ్రైనేజీ సమస్యకు సంబంధించి ప్రధానంగా కాలనీ వాసులు శాంతి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. కాలనీ నుంచి డ్రైనేజీని తీసుకుని వెళ్ళే ప్రణాళికను తక్షణం ఆపాలని వారు కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ శ్రీకాంతి, డిఇ ప్రశాంతి, ఎఇ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జిఎం అరుణ్‌కుమార్ సేవలు మరువలేనివి : శంకర్‌రావ్

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు వ్యక్తిగత పనులకన్నా ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేస్తారని, కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసే చరిత్ర మజ్దూర్ యూనియన్‌కు ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. జిఎం అరుణ్ కుమార్ పదవి విరమణను పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్‌లోని రైల్వే మజ్దూర్ యూనియన్ సెంట్రల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైల్వేలో మజ్దూర్ యూనియన్ నిజాయితీతో నిరంతరం పనిచేస్తుందన్నారు. మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.శంకర్ రావ్, అధ్యక్షులు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికే తప్పా ప్రజా జీవితానికి కాదన్నారు. దక్షిణ మధ్య రైల్వేకు జిఎంగా పని చేస్తున్న అరుణుకుమార్ జైన్ సేవలు మరువలేనివన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీఠ వేశారన్నారు. ఇండియన్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రైల్వే జిఎంకు శాలువాలు కప్పి

రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్‌ను సన్మానిస్తున్న మజ్దూర్ యూనియన్ నేతలు శంకర్‌రావ్, శ్రీనివాస్ తదితరులు

పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిఎం నీరాజ్ అగర్‌వాల్, కార్యదర్శి శ్రీనివాస్, రైల్వే ఉన్నతాధికారులు బ్రీజ్‌మోహన్ మీనా, నిర్మల రాజారామ్, మజ్దూర్ యూనియన్ నేతలు మురళీధర్, ఉదయ భాస్కర్, జోనల్ కోశాధికారి, సరోజిని రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి రవిందర్, హైదరాబాద్ డివిజనల్ కార్యదర్శి క్రిష్ణ సీసిఎస్ అధ్యక్షులు చిలుక స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జూన్ 18 ప్రభాతవార్తః

ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడం ద్వారా వారి సమస్యలను పరిష్కరిస్తూన్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆయన బుధవారం బన్సీలాల్ పేట డివిజన్‌లో పర్యటించి రూ. కోటి 10 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. న్యూ బోయగూడ లోని ఉప్పలమ్మ దేవాలయం వద్ద డీ క్లాస్‌లో 69 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఎంసీహెచ్ క్వార్టర్స్ ముస్లీం బస్తీలో 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అక్కడి నుండి డి క్లాస్‌కు చేరుకొని 6 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం మెట్ల బావి వద్ద గల మసీద్ లైన్‌లో 12.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న జుదీది రోడ్డు పనులను ప్రారంభించారు. తదనంతరం బిల్కి కాంపౌండ్ వద్ద గల ముస్లీం గ్రేవ్ యార్డ్ లో 7.75 లక్షల రూపాయల

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రేవ్ యార్డ్ లో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, డీసీ డాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, రాజేందర్, వెంకట్, అబ్బాస్, రజాక్, ఫహీం, అనిత, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బోధిసత్వ అంబేద్కర్ గ్రంథావిష్కరణ

రవీంద్రభారతి, జూన్ 18 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ లత రాజా ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుద్ధ ధమ్మ మిషన్ వారి బోధిసత్వ అంబేద్కర్ గ్రంథావిష్కరణ రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ట్రస్టీ ఉపాసక కె.కె.రాజా బుధవారం మీడియాకు తెలిపారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ పిఇఎస్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బిఎస్ఐల శుభాభినందనలతో 19 గురువారం రాత్రి 6.02 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఏపి మాజీ డీజిపి ఉపాసక సి.ఆంజనేయరెడ్డి (విశ్రాంత ఐపిఎస్) ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాప్రపూర్ణ డా. యెండ్లూరి అనువాదం, ఉపాసక శ్యామ్ తాగడె రచించిన బోధిసత్వ అంబేద్కర్ పుస్తకాన్ని మోక్షానంద బుద్ధ విహార్, తిమ్మాపూర్ బిక్కు ధమ్మ రక్కిత, పిఇఎస్ కార్యదర్శి టి.సురేష్, తెలంగాణ రాష్ట్ర బిఎస్ఐ అధ్యక్షుడు ఉపాసక జి.పరంధాములు, ఆహ్వానితులు ఉపాసకులు కె.కె.రాజా, పిఎస్ఎన్.మూర్తి, ఎస్.సిద్దోజి రావు తదితరులతో కలిసి ఆవిష్కరిస్తారని, అధికసంఖ్యలో బుద్ధిస్టులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కె.కె.రాజా కోరారు.

అడిక్‌మెట్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్

చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రామ్‌నగర్ ఈసేవా వద్ద వికసిత్‌భారత్ సంకల్ప సభలో భాగంగా కార్నర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అభయాన్ డివిజన్ కన్వీనర్ శ్యామ్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ జరిగింది. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రమేష్ రామ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆర్.శేష సాయి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కె.రాజకుమార్, జి.జనార్దనరెడ్డి, డివిజన్ నాయకులు, పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ వెంటనే చేయాలి

ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే.నాగేశ్వం

ధర్నాచౌక్, జూన్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులం దరినీ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే.నాగేశ్వర్, సీఐటియూ కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో కుటుంబసభ్యులతో కలసి బహిరంగసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికైనా కరెంట్ షాక్ తగలక తప్పదని హెచ్చరించారు. కన్వర్షన్ చేయటం వల్ల ప్రభుత్వం పైన గానీ, యాజమాన్యం పైన గానీ ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. ఆర్టిజన్స్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంతో ఆశ పెట్టుకున్నారని, ప్రభుత్వం స్పందించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ కే.ఈశ్వరరావు, జేఏసీ కన్వీనర్ ఎంఏ.వజీర్, జి.నారాజ్, కందికొండ వెంకటేష్, ఎస్.చంద్రారెడ్డి, కే.లింగం, సలీం పాషా, జే.ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

హోర్డింగ్ ప్రకటనలపై ప్రభుత్వం ప్రత్యేక విధానం తీసుకురావాలి

-తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు బుధవారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని కోట్లాది రూపాయల ఆదాయం పన్నుల ద్వారా సమకూరుతుందన్నారు. ఈ రంగంలోపై ప్రత్యక్షంగా, పరోక్షంగా పది లక్ష మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ రంగాన్ని పట్టించుకోవడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తమ కోసం సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తానని హామీ ఇచ్చారని, 18 నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా 18 శాతం జీఎస్టీ కడుతున్న రంగం కూడా తమదేనని, విద్యుత్ బిల్లులు సైతం యూ నిట్‌కు రూ.16 చొప్పున చెల్లిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున రాష్ట్రంలో 12 వేల నుంచి 13 వేల హోర్డింగ్లు పెట్టుకునే అవకాశం ఉందని, తద్వారా ప్రభుత్వానికి రూ.250 కోట్ల నుంచి రూ.350 కోట్ల వరకు ఆదాయం వస్తుందన్నారు. ఇప్పటికైన రాష్ట్రంలోని అందరు క్యాబినేట్ మంత్రులను కలిశామని, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. కాని ప్రభు త్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి అపాయిం ట్మెంట్ కోసం ప్రయత్నించినా ఫలితం లేదన్నారు. కేవలం రెండు మూడు ఏజన్సీ లకే నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇస్తూ తమకు అన్యాయం చేస్తు న్నారన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మధు, వినోద్ కుమార్, ఆస్లాం, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్ సభ్యులు మధు, వినోద్, అస్లాం తదితరులు

జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో యోగా దివస్

చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త: గాంధీనగర్ డివవిజన్ జవహర్ నగర్ కమ్యునిటీ హాల్‌లో డివిజన్ బిజెపి అధ్యక్షుడు వి.నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ నాయకులతో కలిసి యోగాసనాలు వేశారు. యోగ మాస్టర్ డివైన్ పవర్ యోగా సెంటర్ స్థాపకులు ఎన్.దీనన్ శిక్షణ లో నాయకులు యోగ చేశారు. ఈ సందర్భంగా ఎ.వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 21న జరగబోయే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని ఎల్‌బి స్టేడియంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారని, డివిజన్ నుండి యువకులు,సీనియర్ సిటి జన్స్, మహిళలు నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున యోగ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకాంత్, దామోదర్, విఎస్టీ.రాజు,సత్తి రెడ్డి,పాల శ్రీను,ప్రకాష్ యాదవ్, సత్యేంధర్, చిర్ర యాదగిరి,సుక్క యాదగిరి,నీరజ్, సంయుక్త రాణి పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న బిజెపి నేతలు

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTIRCT, AT: L.B.NAGAR
O.S.No 211 of 2017

BETWEEN:
M.Malla Reddy
.....Petitioner/Plaintiff
AND
M.Anjamma & Others
.....Respondent/Defendant

TO
1. M. Anjamma W/o Late M. Babi Reddy, Aged about 85 years, Occ: Household,
2. M. Narayana Reddy, S/o. Late M. Babi Reddy, Aged 75 years, Occ: Retd. Employee,
3. M. Anja Reddy, S/o. Late M. Babi Reddy, Aged 65 years, Occ: Retd. Service, (Defendants No. 1 to 3 are R/o 16-1-18/3, Saidabad Colony, Hyderabad)
8. Kunchetty Ganeshwar S/o K. Satyanarayana Aged about 41 years, Occ: Business, R/o H. No. 8-1-22/1/A, Near DPS School, Kishan Kumar Enclave, Karmanghat, Saroornagar, R.R. Dist.
18. K. Santosh Sagar, S/o. K. Venkatesh, aged about 27 years, Occ: Business, R/o.H.No.17-2-790/1, Near Water Tank, Madannapet, Saidabad, Hyderabad.
19. N.Devendar Sagar, S/o.N.Pandu, aged about 41 years Occ: Business, R/o.H.No. 16-1-24/124/SRT, Farah Colony, Hyderabad.
21. Bachool Ashok Kumar, S/o. B. Veeraiah, aged about 39 Years, Occ: Business, R/o.H.No.17-2-258/64, Sai Hills, Madannapet, Saidabad, Hyderabad.
22. Ragi Bhaskar Reddy, S/o. R.RamReddy, aged about 56 Years, Occ: Business, R/O.H. No. 5-6-614/2, Plot No.602/NP, Sri Krishna Devaraya Nagar, B.N. Reddy Nagar,R.R. Dist.
23. Adama Vijaya, W/o.A. Krishna Reddy, aged about 46 years, Occ: Plot No.56, Raghavendra Colony, Ragannaguda, Turkayamjal, Hayathangar,R.R. Dist.
25. Gurram Rishit Reddy,S/o.G.Chandra Shekar Reddy, Aged about 19 years, Occ: Student, R/o.H.No. 16-2-835/20/A, Saidabad colony, Saidabad, Hyderabad

The above named Petitioner/Plaintiff have filed the above suit for **PARTITION AND SEPARATE POSSESSION** and the said matter is posted on 07- 07-2025 for your appearance. You are therefore hereby directed to appear on the above said date at 10.30 am either in person or through your counsel, failing which the matter will be decided in your absence as proper law

// BY ORDER OF COURT //
M/s. P.Rajeshwar Rao
Advocate
O/o. Plot No.701, Prashanth Nagar, Vanasthalipuram, R.R.District.

పార్క్, సిమ్మింగ్‌పూల్‌ని అభివృద్ధి చేయాలి : ఆకుల సతీష్

నిజాంపేట్, జూన్ 18, ప్రభాతవార్త

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్‌లో సర్వేనెంబర్ 178, 179 నందు ప్రగతి స్కూల్ ఆనుకొని ఉన్న మూడు ఎకరాల పార్క్ స్థలంలో పగ్రతి స్కూల్ యాజమాన్యం అక్రమ పార్కింగ్, పార్కులో కన్స్ట్రక్షన్ మెటీరియల్ డంపింగ్, స్కూల్ ప్లే గ్రౌండ్, పార్కులో అక్రమ నిర్మాణం, స్కూల్ డ్రైవర్స్‌కు నివాసం, పార్క్ స్థలంలో క్లీనింగ్ ముఖ్యంగా దాదాపు కోటి రూపాయలు ఖర్చుపెట్టి స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేయడం వల్ల పాక్షికంగా ధ్వంసం కావడంపై తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజావాడకంలోకి తేవాలని గతంలో పలుమార్లు ఫిర్యాదులు, ధర్నాలు చేసిన పట్టించుకున్న నాధుడేలేడని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఫలితం అనుకున్న స్థాయిలో లేకపోవడంతో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం పార్కు సమస్యలపై నిరసన తెలుపడమే కాకుండా, కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. కమీషనర్ స్పదించి అధికారులను పంపించి గేట్లకు తాళం వేయించడమే కాకుండా అక్రమ పార్కింగ్ తీసివేశారు. అంతే కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు సిమ్మింగ్ పూల్, పార్క్ స్థలంలో చేయవలసిన అన్ని పనులు పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ పార్కు పేరుకు మాత్రమే ఉన్నదని, పార్క్‌ని ప్రగతి స్కూల్ సొంత ఆస్తిలాగా వాడుకోవడం, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసిన వాడకంలోకి తేలేకపోవడం వల్ల మళ్లీ మరమ్మతులకు రావడంపై గతంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్లు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం అంతంత ఉండేదన్నారు. అధికారుల నిరక్ష్యల్ల వల్ల పదే పదే పార్కుని ప్రైవేట్ వ్యక్తులు పార్కింగ్, పాఠశాల ఇతర అవసరాలకు వాడుకోవడంపై కమిషనర్‌ను నిలదీయగా, అధికారులను పంపించి పార్కింగ్ చేసిన ప్రగతి స్కూల్ వెహికల్ ఖాళీ చేస్తామని, భవిష్యత్తులో పెట్టమని అంతే కాకుండా పార్క్ గేట్‌కి తాళాలు వేయడం జరిగిందన్నారు. ఈ పార్క్‌కి స్వామి వివేకానంద పార్కుగా పేరు పెట్టి, పార్కులో పూర్తిగా శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. దాదాపు కోటి రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన సిమ్మింగ్ పూల్‌ని మరమ్మతులు చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని, పార్కులో అక్రమ నిర్మాణం కూల్చివేసి పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ముఖేష్, ఎల్ల స్వామి, అశోక్, దశరథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సతీష్

సార్..మా సమస్యలు పరిష్కరించండి

-మంత్రి వివేక్‌కి మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వినతి

హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త: సుదీర్ఘకాలంగా నెలకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన జీహెచ్ఎంసీ లోని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ ఆధ్వర్యంలో నేతల బృందం బుధవారం కార్మిక, మైనింగ్ శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. సచివాలయంలో మంత్రి వివేక్ ను కలిసిన నేతలు మంత్రిగా నియమితులైనందుకు ఆయన్ను సన్మానించారు. ఆ తర్వాత జీహెచ్ఎంసీలో యూనియన్ గుర్తింపు ఎన్నికల నిర్వహణ, పర్మినెంట్ ఉద్యోగుల హెల్త్ ఇన్స్యూరెన్స్ లిమిట్ ను రూ.10 లక్షలకు పెంచటంతో పాటు దశాబ్దాలుగా ఎదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు ప్రమోషన్లు ఇప్పించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలోని సుమారు నాలుగు వేల మంది పర్మినెంట్ ఉద్యోగుల్లో సుమారు సగానికి పైగా ఉద్యోగులకు సొంత ఇండ్లు లేవని, ఈ విషయాన్ని గుర్తించి సర్కారు వెంటనే జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యోగులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. సొంతింటి స్థలాల కోసం దశాబ్దాలుగా ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని ఆదిల్ మంత్రి వివేక్ కు వివరించారు. కిందిస్థాయి నుంచి రాజకీయాల్లో ఎదిగిన వివేక్ వెంకటస్వామికి కార్మిక శాఖను అప్పగించటంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక శాఖ హర్షం వ్యక్తం చేస్తుందని, వివేక్ హయాంలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ధీమా వ్య

బాధితుడికి మైనంపల్లి ఆర్థిక సహాయం

జూన్ టర్నల్ కుటుంబానికి ఆర్థిక శాఖ అందజేసిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి జూన్18,ప్రభాతవార్త : పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన, ప్రమాదాలు జరిగిన, అనారోగ్యానికి బారిన పడిన వారందరికీ మైనంపల్లి హనుమంతరావు నిరంతరం ఆర్థిక సహాయం చేస్తున్నాడని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, మైనార్టీల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని కార్పొరేటర్ పై ప్రేమ కుమార్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలు తీసివేసిన జాన్ టర్నల్ కి వైద్య చికిత్స నిమిత్తం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని జాన్ టర్నల్ కు కృత్రిమ కాలు చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాయకులు ఫరీద్, సనాది శంకర్ శ్రీకాంత్ పాల్గొన్నారు

యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి
న-ప్రిన్సిపాల్ అప్పారావు

జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు తదితరులు

మలక్ పేట ,జూన్ 18, ప్రభాతవార్త: యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని దిల్ షుక్ నగర్ అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో జాబ్ మేళా ను నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ జాబ్ మేళాలో వివిధ బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు విచ్చేసి సుమారు 147 మంది యువతి, యువకులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకోవడం జరిగిందని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం తమ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. జాబ్ మేళాకు నగరవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి వందల మంది యువత హాజరయ్యారని తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, ప్లే కన్సల్టింగ్ సర్వీసెస్ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాలో పెద్ద ఎత్తున యువత విచ్చేయడంతో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు
న- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్

టిపిసిసి ప్రధాన కార్యదర్శి బోల్లు కిషన్‌ను సన్మానించి భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందజేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ షకీల్ తదితరులు

మలక్ పేట ,జూన్ 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో మలక్ పేట లో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి ప్రధాని కార్యదర్శి బొల్లు కిషన్ విచ్చేయగా ఆయనకు మహమ్మద్ షకీల్ పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బొల్లు కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని సూచించారు. డైరెక్టర్ మహమ్మద్ షకీల్ మాట్లాడుతూ గ్రేటర్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చక్రపాణి, మహేష్ కుమార్, నాయకులు సంతు, మమ్మద్ తౌఫిక్, మహమ్మద్ జలీల్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

చెంగిచెర్ల హిమగిరి కాలనీలో 20 లక్షలతో సిసి రోడ్లు శంకుస్థాపన చేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ , హిమగిరి కాలనీవాసులు

బోడుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త: బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల హిమగిరి కాలనీలో బుధవారం రోజున సుమారు రూ. 20 లక్షల నిధులతో సిసి రోడ్ పనులకు బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటి మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ , హిమగిరి కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొత్త రవి గౌడ్ మాట్లాడుతూ...రెండో డివిజన్లోని సిసి రోడ్ల, డ్రైనేజీ మిగిలిపోయిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ,ఆచార్య ముఖ్య సలహా దారులు అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అభిలాష్ రెడ్డి ఉపాధ్యక్షులు విజయ నాగరాజు ప్రధాన కార్యదర్శి మారుతీ శ్రీనివాస్ కోశాధికారి రవీందర్ రెడ్డి సలహాదారు కిరణ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బషీర్, పవన్ శివనారాయణ,శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హిమగిరి కాలనీ వాసులు, పాల్గొన్నారు.

జువెనల్ హోమ్ డీ అడిక్షన్ సెంటర్‌లో బాలలకు అవగాహన

సైదాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని జువెనల్ హోమ్‌లో ఉన్న డీ అడిక్షన్ సెంటర్‌లో బుధవారం బాలలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి సందీప్ శాండిల్య, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఐపిఎస్ అధికారులు అభిషేక్ మొహంతి, రూపేష్, డిసిపి చైతన్యకుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజలు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ గాంధీనగర్-నాదర్‌గుల్ రహదారి విస్తరణ పనుల్లో జాప్యం

-మొక్కుబడిగా రోడ్డు ప్యాచ్‌వర్కు, మరమ్మతు పనులు చేస్తున్న కార్పొరేషన్

-అధికార కాంగ్రెస్ నేతల అసహనం..శాశ్వత రోడ్డు నిర్మాణం కోసం పట్టు

-రంగారెడ్డి కలెక్టర్‌కు, కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్‌కు ఫిర్యాదు చేసిన నాయకులు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న నాదర్‌గుల్ మర్రి హన్మంత్‌రెడ్డి తదితరులు



కెఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్ళిన కాంగ్రెస్ బృందం

సరూర్‌నగర్, జూన్ 18 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రధానమైన నాదర్‌గుల్ నుండి బడంగ్‌పేట్ గాంధీనగర్ బస్టాప్ వరకు అసంపూర్తిగా ఉన్న ఆర్అండ్‌బి రహదారి విస్తరణ అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేయకుండా కేవలం తూతూ మంత్రంగా ప్యాచ్ వర్కులు, మరమ్మతు పనులు చేయడంపై కార్పొరేషన్‌పై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధి ప్రారంభమయ్యే ఉద్యోగ్‌నగర్ కమాన్ నుండి బడంగ్‌పేట్ గాంధీనగర్ బస్టాప్ వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి మంత్రి, స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చొరవతో రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు చేసి బిటి రహదారిని నిర్మించడం జరిగింది. ఆ తర్వాత సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేసి మధ్యలో విద్యుత్ స్తంభాలు, ఆహ్లాదాన్నిచ్చే చెట్లను కూడా నాటారు. అయితే గాంధీనగర్ బస్టాప్ నుండి నాదర్‌గుల్ వరకు చేపట్టాల్సిన మిగతా దశ రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల్లో ఇప్పటికీ ఆలస్యం జరుగుతున్నది. ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా అసంపూర్తి పనులు మొదలు కాలేదు. దీంతో నాదర్‌గుల్, గాంధీనగర్ రోడ్డు అధ్వాన్నంగా మారి గతుకులతో గుంతలమయమై ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో ఇటీవల నాదర్‌గుల్ గ్రామ బిజెపి నాయకులు ఆర్అండ్‌బి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి వంటా వార్పు చేసి తమ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దీంతో అక్కడికి వచ్చిన కమీషనర్ సరస్వతి 15 రోజుల్లో రోడ్డు విషయంలో చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో బిజెపి నేతలు ఆందోళన విరమించారు.

ప్యాచ్ వర్కులపై అధికార నాదర్‌గుల్ కాంగ్రెస్ నేతల అసహనం

బడంగ్‌పేట్‌లో మాదిరిగా నాదర్‌గుల్ పరిధిలో ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు చేయకుండా కార్పొరేషన్ అధికారులు కేవలం రోడ్డుకు ప్యాచ్‌వర్కులు మాత్రమే చేయడంపై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాదర్‌గుల్ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. శాశ్వతంగా రోడ్డు నిర్మాణపు పనులు చేయకుండా కమీషనర్ సరస్వతి మొక్కుబడిగా రోడ్డు మరమ్మతు పనులు అక్కడక్కడా చేయించడంపై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిత్యం వేలాది వాహనాలు, లక్షలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రోడ్డు విస్తరణ అభివృద్ధిపై కమీషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ ఉన్నా రోడ్డు పనులు ప్రారంభించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

కలెక్టర్‌కు, కెఎల్ఆర్‌కు ఫిర్యాదు చేసిన మర్రి హన్మంత్‌రెడ్డి తదితరులు

రోడ్డు విస్తరణ, అభివృద్ధి, బిటి నిర్మాణం విషయంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ తీవ్ర జాప్యం చేస్తుండడంపై అసహనంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్‌లకు ఫిర్యాదు చేశారు. నాదర్‌గుల్ మాజీ సర్పంచ్, బాలాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి హన్మంత్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, పార్టీ నాయకులు బంగారు అశోక్, శేఖర్, బంగారు శంకర్‌లతో పాటు కార్యకర్తలు నాగరాజ్, రజనీకాంత్ యాదవ్, బంగారు మురళి, కోవ శ్రీను యాదవ్ తదితరులు కలెక్టర్, కెఎల్ఆర్‌ను కలిసి వేర్వేరుగా ఫిర్యాదు పత్రాలను అందజేశారు. ప్రజల అసౌకర్యం దృష్ట్యా వెంటనే శాశ్వత రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అయితే కాంగ్రెస్ నేతల వినతికి స్పందించిన కెఎల్ఆర్ అప్పటికప్పుడు కమీషనర్ సరస్వతికి ఫోన్ చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని సూచించినట్లు తెలిసింది.

ప్రపంచ దృష్టి ఆకర్షించేలా మోడీ పాలన : బూర నర్సయ్య గౌడ్

తుర్కయంజాల్,జూన్ 18,ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్ర మోధీ పాలన 11 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నందున వికసిత్ సంకల్ప సభ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడ గ్రామంలో, మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్ప సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మరియు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ బుపాల్ గౌడ్ విచ్చేసి బూర నర్సయ్య గౌడ్ వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోధీ గత కాంగ్రెస్ పాలనలో 70 సంవత్సరాలలో లేని అభివృద్ధి నరేంద్ర మోధీ 11 సంవత్సరాలు దేశ ప్రధాన సేవకునిగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారని, దేశవ్యాప్తంగా 81 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత రేషన్, ఇచ్చారని, నాలుగు కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 54 వేల 917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం,3.96 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్ మిషన్లో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం, కోవిడ్ సమయంలో ఉచితంగా ప్రాణాలు కాపాడే వ్యాక్సిన్, దేశ రక్షణ కోసం అనేక నిధులు కేటాయించిన ఘనత నరేంద్ర మోధీ జీ అని తెలియజేశారు. ప్రజా సంక్షేమం, రైతు అభివృద్ధి, మౌలిక వసతులు, మహిళా సాధికారత, ఐటీ రంగంలో డిఫెన్స్ సెక్టార్లో ఈ దేశంలో జరిగిన పురోగతిని ప్రజలకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చి గల రమేష్, కొంగ్రు పురుషోత్తం, రాష్ట్ర సోషల్ మీడియా కన్వేర్ కార్తీక్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి బాల్ రెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, నరసింహ గౌడ్, పాపన్న, రామ్ రెడ్డి, బల్దేవ్ రెడ్డి, కడారి శ్రీలత అనిల్ కుమార్, బూర మహేష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, మైలారం బాబు, అన్నచనేని దాసు, విశాల్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బియన్‌రెడ్డి నగర్‌లో రిజిస్ట్రేషన్‌ల సమస్యకు త్వరలో పరిష్కారం : మధుయాష్కీ

వనస్థలిపురం. జూన్.18.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి. నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ ల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని టిపిసిసి ప్రచారకమిటి చైర్మన్, మాజీ ఎం.పి.మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు.118 జి.ఓ ను మధుయాష్కీ ఆపాడని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని సాగర్ కాంప్లెక్స్ లో 118 జి.ఓ బాధితులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతూ హుడా అనుమతులు పొందిన లే అవుట్ స్థలాలను కొనుగోలు చేసిన ప్రజలను జి.ఓ.118 ద్వారా భుఆక్రమనదారులుగా చిత్రీకరించడం సిగ్గుగా లేదా అని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని ప్రశ్నించారు. మోసం చేయడం,అన్ని అవకాశాలు కల్పించిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి, పార్టీ మారి ,ప్రజలను మోసం చేయడం నీ చరిత్ర అని విమర్శించారు.11 సంవత్సరాలు ఎమ్మెల్యే గా అధికార పార్టీలో ఉండి రిజిస్ట్రేషన్ లసమస్యను ఎందుకు పరిష్కరరించలేదని సుధీర్ రెడ్డిని ప్రశ్నించారు. తప్పుల తడకగా కన్వేయన్స్ డీడ్ ను ప్రజలకు ఇప్పించి ధగా చేశావని ఆరోపించారు.రిజిస్ట్రేషన్ ల విషయం .ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని మధుయాష్కీ బాధితులకు హామీ ఇచ్చారు. పదవి ఉన్న,లేకున్నా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మామూలేనని, ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను నమ్మించి ,అనంతరం సమస్యలు గాలికి వదిలేయడం,సమస్యల పట్ల అవగాహన లేకపోవడేనన్నారు. కాంగ్రెస్ నాయకుడు గణేష్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి, కార్పొరేటర్ లు రాగుల వెంకటేశ్వర రెడ్డి,సుజాత నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్ గౌడ్,నెలపాటి రామారావు, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ యాదవ్,వినయ్ పటేల్, సోలిపురం వెంకట్రామిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి,భీమిడి రాజశేఖర్ రెడ్డి, మాధవి, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

హైకోర్టు మందలించినా మారని జిహెచ్ఎంసి అధికారుల తీరు

-అక్రమ సెల్లార్ నిర్మాణం చేపడుతున్నా చర్యలపై అధికారుల సాగదీత

-నేడో రేపో స్లాబు నిర్మాణానికి వేగంగా పనులు

సైదాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినా అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తున్నారని తెలిసినా నిర్మాణాలు పూర్తయ్యే వరకు అధికారులు కళ్లు మూసుకుంటున్నారా అంటూ న్యాయస్థానం కీలక వ్యాఖ్యాలు చేసినా జిహెచ్ఎంసి సర్కిల్ 7 అధికారులు మాత్రం తాము కళ్లు మూసుకునే ఉంటామన్న విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెలువడుతున్నాయి. ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్ చౌరస్తాలో స్టిల్ట్ ప్లస్ టు భవన నిర్మాణం కోసం అనుమతి తీసుకుని సెల్లార్ నిర్మాణ పనులు చేపడుతుండడంతో గతంలో జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయించారు. అయితే నోటీసుల జారీ అనంతరంన కూడా నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబు వేయడానికి సెంట్రింగ్ వర్క్ చేయడంతో అధికారులు దానిని తొలగించారు. తాజాగా గత కొద్ది రోజల నుంచి మరోసారి సెల్లార్ నిర్మాణానికి వేగంగా పనులు చేపడుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో స్లాబు నిర్మాణం పూర్తి చేయడానికి వేగంగా పనులు చేపడుతున్నారు. సెల్లార్ నిర్మాణంనకోసం గుంతను తవ్వినప్పటి నుంచే స్థానిక కాలనీ సంక్షేమ సంఘంతో పాటు పలువురు ఈ అక్రమ సెల్లార్ నిర్మాణంనగరించి ఫిర్యాదు చేస్తున్నారు. అధికారుల కాలయాపనను ఆసరాగా తీసుకుని సదరు నిర్మాణ దారు దశల వారీగా పనులు పూర్తి చేస్తూ స్లాబు వేసే వరకు చేరుకున్నారు. స్లాబు నిర్మాణం పూర్తయితే అధికారులు కూల్చివేతలు చేపట్టినా స్లాబుకు రంధ్రాలు పెట్టి వెళ్లిపోతారు తప్ప పిల్లర్లతో సహా ఎక్కడా కూల్చివేతలు చేపట్టిన దాఖలాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకునే సదరు నిర్మాణ దారు వేగంగా సెల్లార్ స్లాబు పనులు పూర్తి చేస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అక్రమంగా సెల్లార్ స్లాబు నిర్మాణానికి సెంట్రింగ్ పని పూర్తి చేస్తున్న దృశ్యం

పోలీసుల బందోబస్తు కోసం..

అనుమతి లేకుండా సెల్లార్ నిర్మాణం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, బందోబస్తు కోసం పోలీసులకు దరఖాస్తు చేయడం జరిగిందని, పోలీసు బందోబస్తుకు అనుమతి వచ్చిన వెంటనే కూల్చివేతలు చేపడుతామని డిసి మంగ తాయారు పేర్కొన్నారు.

జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమీక్ష

నాచారం, జూన్ 18 ప్రభాతవార్త : మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో బుధవారం జలమండలి అధికారులు డిజిఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్ లతో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో సుభాష్ నగర్ కాలని, బాబా నగర్ కాలనీ, నెహ్రూ నగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, మర్రిగూడా, బాబా నగర్ (నాచారం) ఓల్డ్ మల్లాపూర్ ల్లో మంజూరైన భూగర్భ డ్రైనేజి పనులు త్వరగా మొదలు పెట్టేవిధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజల నుంచి పిర్యాదులు రాగానే వెంటనే పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ, సీవరేజీ లైన్ డిసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

గాయత్రీ నగర్‌లో సిసి రోడ్లు వేయించండి

మధుయాష్కీకి వినతిపత్రం అందజేస్తున్న భావనా శ్రీనివాస్ తదితరులు.

వనస్థలిపురం. జూన్.18.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్‌లోని గాయత్రీ నగర్ లో సి.సి.రోడ్లు నిర్మించాలని జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావనా శ్రీనివాస్ బుధవారం టి.పి.సి.సి.ప్రచారకమిటి చైర్మన్, మాజీ ఎం. పి. మధుయాష్కీ గౌడ్ ను హయత్ నగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్లు గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్నాయని, వర్షం వస్తే రోడ్లు బురదమయం గా మారి ప్రమాదకరంగా తయారయ్యాయన్నారు. అందుకు స్పందించిన యాష్కీ అధికారుల తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని మధుయాష్కీ తెలిపినట్లు శ్రీనివాస్ తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో భద్రారెడ్డి, సత్యనారాయణ శ్రీనివాస్,శరత్,జయరామ్, కృష్ణ,వెంకట్ రెడ్డి ఉన్నారు.

సైబర్ క్రైమ్ బాధితులకు నగదు అందజేత

నేరేడ్ మెట్, జూన్ 18, ప్రభాతవార్త: సైబర్ క్రైమ్ కేసులలో డబ్బులు పోగొట్టుకున్న 52 మంది బాధితులకు నేరేడ్ మెట్ పోలీసులు స్టేషన్ ఆవరణలో డబ్బులు తిరిగి ఇప్పించడం జరిగిందని నేరేడ్ మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ మోసలకు గురై డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు కోర్ట్ ద్వారా ప్రాసెస్ చేసిన 8,33,6115 రూపాయలు అందజేయడం జరిగింది అని తెలిపారు. బాధితులకు డబ్బులు తిరిగి ఇప్పించడంలో భాగస్వామ్యమైన హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య,నాగ లత, కుమారి, స్వప్న లను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ కు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని,ఒకవేళ సైబర్ క్రైమ్ కు బాధితులుగా మారినట్లయితే వెంటనే (గోల్డెన్ అవర్లో)19 30 లేదా సైబర్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేసినట్లయితే రిఫండ్ కి ఆస్కారం ఉంటుందని ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలియజేశారు. డబ్బులు పోగొట్టుకున్న బాధితులు తిరిగి డబ్బులు రావడంతో వాళ్ల ముఖాలలో సంతోషం విరాజిల్లుతుంది. ప్రజలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం కలుగుతుందని బాధితులు పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులు వైద్యులతో సమానం : రాంప్రదీప్

కుషాయిగూడ, జూన్ 18, ప్రభాతవార్త : వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధాన్ని చేపడుతున్న జిహెచ్ఎంసి పారిశుధ్ధ కార్మికులు పారిశుధ్ధ వైద్యులు అని బిజెపి మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ అధ్యక్షులు జిల్లా నాయకులు మునిగంటి రామ్ ప్రదీప్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ఎస్ బి కాలనీ మీర్పేట్ డివిజన్లో ఏర్పాటుచేసిన వేడుకల్లో జిహెచ్ఎంసి పారిశుధ్ధ కార్మికులకు ఆయన చీరలు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కరోనా మహమ్మారి సమయంలో వేల మంది ప్రాణాలు కోల్పోతున్న భయపడకుండా సేవలు అందించిన పారిశుధ్ధ కార్మికుల త్యాగాన్ని మర్చిపోలేమన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం అర్ధరాత్రి సమయంలో సైతం పనిచేస్తూ ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తున్న కృషిని కొనియాడారు. వారి జీతాల పెంపునకు రాష్ట్ర ప్రబుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**-విద్యా ప్రమా